## కేటీఆర్‌ను కలిసిన నాయకులు



తెలంగాణభవన్‌లో జరిగిన ఉగాది వేడుకల్లో కంటోన్మెంట్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు సి.ఎన్ నర్సింహ్మా ముదిరాజ్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

**– మారేడ్‌పల్లి, మార్చి 30**

## పద్మారావుగౌడ్‌కు శుభాకాంక్షలు



ఉగాదిని పురస్కరించుకొని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మి పార్టీ శ్రేణులతో కలిసి పద్మారావు గౌడ్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కార్పొరేటర్ శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, శ్రీనివాస్ గౌడ్ ,అమర్ బాన్సోడె, మనోహర్, సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.

**– అడ్డగుట్ట, మార్చి 30**

## పెట్టుబడి దారులకే ప్రభుత్వం వత్తాసు

ముషీరాబాద్, మార్చి 30 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభు త్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి ఒక ప్రకటనలో ఆరోపిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపె ట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి ఒడికట్టిందని అన్నారు. హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టడంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైందని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ఉనికికి ప్రమాదం పొంచి ఉందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును పీడీఎస్ యూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.

# నడిరోడ్డు పైనే చేపల విక్రయం..

- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు




రాంనగర్ రోడ్డులోని చేపల మార్కెట్‌లో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ముషీరాబాద్, మార్చి 30 : ముషీరాబాద్ చేపల మార్కెట్ రోడ్డు మీదికి వచ్చింది. వ్యాపారులు క్రమంగా ప్రధాన రోడ్డుకు ఇరువైపులా అమ్మకాలు సాగిస్తున్నారు. ఫలితంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విశాలమైన ప్రదేశంలో చేపల మార్కెట్ కడతామంటే అంగీకరించని వ్యాపారులు చేపల అమ్మకాలు మాత్రం రోడ్డుమీద చేపడుతూ ట్రాఫిక్‌నకు అంతరాయం కలిగిస్తున్నారు. రాంనగర్ నుంచి ముషీరాబాద్ ప్రధాన మా ర్గంలో చేపల మార్కెట్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా చేపల అమ్మకాలు సాగించడంతోపాటు భారీ వాహనాల రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలిపి చేపలు కొనేందుకు వినియోగురుల పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రోజు రోజుకూ సమస్య జటిలమవుతుంది. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.

**సెలవు రోజుల్లో రోడ్డుపైనే వాహనాలు..**

ఆదివారం సెలవు రోజుల్లో అయితే గంటల తరబడి రోడ్డుపైనే వాహనాలు నిలిపి వేచి ఉండాల్సిన పరిస్థితి. చేపల మార్కెట్ రహదారి నుంచి మొదలుకొని అరకిలో మీటరు వరకు పాఠశాలలు, ఆస్పత్రులు కొనసాగుతున్నాయి. చేపల విక్రయం రోడ్డుపై ఇష్టానుసారంగా చేస్తుండటంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాక అత్యవసర వాహనాలు వెళ్లాలంటే ఆర్టీసీ క్రాస్ రోడ్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రాజ్యాంగాన్ని ప్రచారం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న భూపతి వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, మార్చి 30 : భారత రాజ్యాంగాన్ని పల్లె పల్లె నా కళాకారులచే ప్రచారం చేయాలని తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్‌కే హాల్లో ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా భారత రాజ్యాంగ శ్రవణం చేశారు . ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు అంచనా వేయగలిగేది మన శ్రమదేశ ప్రణాళికలు శాస్త్రీయ పరమైన సరికొత్త ఆలోచనలతో సాంస్కృతిక విధానానికి పునాదులు వేయాలని అని అన్నారు. శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలంటే రాజ్యాంగానికి ఎటు వంటి ప్రమాదం రాకుండా మతశక్తుల నుంచి కాపాడుకోవడం కళాకారుల కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ చైర్మన్ మురళీధర్ దేశ్పాండే ఈ కార్యక్రమం జి. నరేష్ టీపీఎస్ కే నాయకులు పి. నాగేశ్వరరావు, మహేశ్ దుర్గే డప్పు స్వామి, రాజయ్య గౌడ్ యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్స్ , బ్రాహ్మణి, వెంకట్ కోన తదితరులు పాల్గొన్నారు



కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఉత్సాహంగా ఉగాది వేడుకలు

అడ్డగుట్ట, మార్చి 30: అడ్డగుట్ట కార్పొరేటర్ కార్యాలయంలో ఉగాది పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ పార్టీ శ్రేణులకు పచ్చడిని పంపిణీ చేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్‌ను పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, అమర్ బాన్సోడె, సత్తయ్య గౌడ్ ,మనోహర్, వసంత, ఎల్లయ్య, మోహన్ ,దేవయ్య, నర్సింగ్, అయోధ్య, విజయ, చిన్న ,భాగ్య పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం..

చిక్కడపల్లి : నగరంలో ప్రసిద్ధిగాంచిన చిక్కడపల్లి వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది నూతన సంవత్సం సందర్భంగా సాయంత్రం పంచాంగ శ్రవణం జరిగింది.

ఈ సందర్భంగా అర్చకులు లక్ష్మీపతి శర్మ పంచాంగ శ్రవణం వినిపించారు. దేవాలయం పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్, కార్యనిర్వాహణాధికారి మాచర్ల దేవనాదం. కందాల వెంకటాద్రి , కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు



ఉజ్జయిని మహంకాళి అమ్మవారు సికింద్రాబాద్



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

ముషీరాబాద్ : రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశ్వా వసు నామ ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జెమినీ కాలనీలోని సంఘం కార్యాలయంలో పేద పండితులచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వేనిశెట్టి సుధాకర్ గుప్తా, వాడకట్టు రాజు, చామల శ్రీనివాస్, బుక్క రమేష్, నేతి సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్, ప్రకాశ్ పాల్గొన్నారు.



వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం వింటున్న భక్తులు

**ఉగాది పచ్చడి పంపిణీ..**

బొల్లారం : కంటోన్మెంట్ ఒకటో వార్డు బోయినపల్లి బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో ఆదివారం కం టోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని పచ్చడి పంపిణీ చేశారు.అనంతరం ఈ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మానేం శ్రీనివాస్ రెడ్డి, ప్రభు గుప్తా, రాజు, మధు, వర, పవన్ తదితరులు పాల్గొన్నారు.



బోయిన్ పల్లి బస్ స్టాప్ వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తదితరులు

బొల్లారం : విశ్వావసునామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం బీఆర్ఎస్ నా యకుడు రాగిరి టింకు గౌడ్ యువసేన ఆధ్వర్యంలో న్యూ బోయిన్పల్లి లో దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద చిన్నారులకు ఉగాది పచ్చడి అందజేశారు. ఈ సందర్భంగా టింకు గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ బోయిన్పల్లి వాసులకు తెలుగు నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. దేవి ప్రసాద్, యశ్వంత్, శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న భక్తులు



చిన్నారులకు ఉగాది పచ్చడి అందజేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు టింకుగౌడ్

## ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు స్వీకరిస్తున్న ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి

సికింద్రాబాద్,మార్చి 30: వారాసిగూడలోని జడ్ఎం బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ నేతలు, పవిత్ర రంజాన్ మాసంలో, ముఖ్యంగా లైలతుల్ ఖద్ర్ సందర్భంగా, పోలీస్ శాఖ తీసుకున్న భద్రతా చర్యలు, సౌకర్యాల నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. వీటి వల్ల భక్తులు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రార్థనలు చేయగలిగారు. డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ.. రంజాన్ నెల 28 రోజులు ప్రశాంతంగా, సామరస్యపూర్వకంగా పూర్తి అయినట్లు చెప్పారు.

## మెట్టుగూడ విజయపురి కాలనీలో..



మెట్టుగూడ విజయపురి కాలనీలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ రాచూరి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలను కార్పొరేటర్ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

**– అడ్డగుట్ట, మార్చి 30**

## అంబేద్కర్ కళాశాలలో..



బాగ్‌లింగపల్లిలోనొ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ఆదివారం సాయంత్రం రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ తోపులు అందజేశారు.. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**– చిక్కడపల్లి, మార్చి 30**



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ

చిక్కడపల్లి : మతసామరస్యానికి రంజాన్ ప్రతీకని బీఆర్ఎస్ నాయకుడు ము ఠా జయసింహ అన్నారు. సబర్మతినగర్ బస్తీలోని సుభాని మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు జయసింహ హాజరై మొహమ్మద్ మహబూబ్, బస్తీ నాయకులు మమ్మద్ గౌస్,బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, సత్యనారాయణ, ఆనంద్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారాలు ప్రదానం



పురస్కారం అందజేస్తున్న పుష్పగిరి విద్యారణ్య భారతి

ముషీరాబాద్, మార్చి 30 : కలియుగంలో ఆధ్యాత్మిక మార్గం మాత్ర మే రక్షణ ఇస్తుందని పుష్పగిరి విద్యా శంకర భారతీ మహా స్వామి సందేశం ఇచ్చారు. ఆదివారం త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై వంశీ సంస్థల నిర్వహణలో విశ్వావసు సంవత్సర ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పుష్పగిరి విద్యా శంకర భారతీ స్వామి పాల్గొని తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన వేద పండితులు భట్టర్ సుందర ప్రహ్లాదాచార్యులును వంశీ వేద ఉగాది పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్య శ్రీ రచించిన లలితా సహస్ర నామ వ్యాఖ్యానం, డాక్టర్ మీనాక్షి రచించిన సాయి త్వ మేవ శరణం మమ గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహా రావు, తిరుమల గ్రూప్స్ చంద్ర శేఖర్, బి.వ్యాస కృష్ణ, రాధ వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు, డాక్టర్ తెన్నేటి సుధ, సుంకరపల్లి శైలజ సుధా తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

బొల్లారం, మార్చి 30 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి అన్నారు. ఆదివారం బోయిన్పల్లి సమతా నగర్ కాలనీలో ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, సైబర్ నేరాలు, శాంతి భద్రతల సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినా స్పందించకూడదని, కాలనీలో భద్రతా చర్యలకు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఐ, ఎస్సై నాగేంద్రబాబు, సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, సిఐ శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి



రంజాన్ సందర్భంగా చిలకలగూడ ఈద్గా దగ్గర చెత్తను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు